క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ పట్టణ ఏఈ సాయికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బొమ్మాయిపల్లి అండర్‌పాస్ నుంచి సింగన్నగూడెం వరకు 33కేవీ విద్యుత్ లైన్ షిఫ్ట్ చేసే పనుల కారణంగా హౌసింగ్ బోర్డు కాలనీలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

యాదగిరిగుట్ట: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని మల్లాపురం వెళ్లే దారిలో శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప మాలధారణ స్వాములకు అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలాధారణ భక్తులు, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మహా పడిపూజ

భువనగిరి రూరల్ : మండలంలోని రామచంద్రపురం గ్రామంలో శుక్రవారం భువనగిరి శ్రీశైలం గురుస్వామి, రాచర్ల రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పెండెం శ్రీనివాస్, క్లాం వెంకటేష్, రచ్చ ప్రభాకర్, సాధు ఉపేందర్, పోల రాములు, రాంపల్లి చంద్రం, ఎడ్ల రాంబాబు, కాలేరు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన మెడివిజన్ ఐ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం యూనిట్ అధ్యక్షుడు బి.యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వల్లభాయ్, కోశాధికారి వారాల యాదగిరి, మాజీ అధ్యక్షుడు మర్రి ఆనందం, సుబ్రహ్మణ్యశర్మ, జి.వెంకటేశ్వర్లు, సత్తయ్య, చేపూరి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

భువనగిరిటౌన్ : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజీఏసీ జిల్లా అధ్యక్షుడు మందడి ఉపేందర్ రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, ఆంజనేయులు గారు.ఏవీ కిరణ్, కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, ఆనందం పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

భువనగిరిటౌన్ : మున్సిపల్ కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో శుక్రవారం పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఈరపాక నరసింహ, కాలనీ వాసులు మాటూరి బాలేశ్వర్, ఆగేశ్వరరావు, రత్న రాజశేఖర్, నరేష్, శేఖర్, భూపాల్ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే ఫాంలో విశ్వబ్రాహ్మణ కులం పేరు చేర్చాలి

రామన్నపేట : సమగ్ర కుటుంబ సర్వే ఫాంలో విశ్వబ్రాహ్మణ కులం పేరు చేర్చాలని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కులప్రాతిపదికన బీసీ కమిషన్ బీసీ(బీ) సీరియల్ నంబర్ 21లో విశ్వబ్రాహ్మణులను చేర్చారన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేలో విశ్వబ్రాహ్మణ కుల ప్రస్తావన లేకపోవడం దారుణమన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న వెంకటేశ్వర్లు

మోత్కూరు : మండలంలోని పొడిచేడు గ్రామానికి చెందిన కాకులరపు ప్రతాప్‌రెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.52 వేల చెక్కును శుక్రవారం మోత్కూరు పీఏసీఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ రూరల్:ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్ అన్నారు. మండలంలోని పంతంగి గ్రామానికి చెందిన ఆనగంటి వెంకటేష్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.40వేల చెక్కును శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సుర్వి రాజు, అంబేద్కర్,నల్ల యాదయ్య, వెంకటేష్, తూర్పింటి వంశీ పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. భక్తులు వేకువజాము నుంచే ఆలయాలకు వెళ్లి కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ఆలయాల్లో భక్తులకు అన్నదానం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



భువనగిరి : పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు



వలిగొండ : భీమలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు



యాదగిరిగుట్టరూరల్: సైదాపురం శివాలయంలో పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



భువనగిరి రూరల్ : తాజ్‌పూర్ శివాలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



రాజాపేటలో..



ఆత్మకూరు(ఎం) : శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



ఆలేరురూరల్: కొలనుపాక సోమేశ్వరాలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు



చౌటుప్పల్: ట్రినిటీ స్కూల్‌లో..



మోత్కూరు : కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు



భూదాన్‌పోచంపల్లి : దీపాలు వెలిగిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి కుమార్తె కీర్తిరెడ్డి



భువనగిరి : పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



రామన్నపేట : వెల్లంకి శ్రీ శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో ఆకాశదీపం వెలిగిస్తున్న భక్తులు



ఆత్మకూరు(ఎం)లో..

ప్రజల మేలు కోసమే సమగ్ర కుటుంబ సర్వే

- కలెక్టర్ హనుమంతరావు

బీబీనగర్ : ప్రజల మేలు కోసమే రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపడుతుందని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కొనసాగుతున్న సర్వే తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేకు ప్రజలు సహకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 46శాతం సర్వే పూర్తయ్యిందన్నారు. అందుబాటులో లేని వారు అధికారులకు సమాచారం ఇచ్చి సర్వే చేయించుకోవాలన్నారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీధర్, ఆర్ఐ వెంకట్‌రెడ్డి ఉన్నారు.



బీబీనగర్ : సర్వే వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ హనుమంతరావు

సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన

భువనగిరి రూరల్ : మండలంలోని బాలంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను శుక్రవారం జెడ్పీ సీఈఓ శోభారాణి పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసి ఐకేపీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఎన్యుమరేటర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కొనసాగుతుంది. శుక్రవారం మండల కేంద్రంతో పాటు పల్లెర్ల, లింగరాజుపల్లి, సింగారం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ఎంపీడీఓ రాములు నాయక్ పరిశీలించారు. సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట సూపరింటెండెంట్ ఎ. లోకేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

నిజాంకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులే

గుండాల : నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులేనని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పోతరబోయిన మీనయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు, త్యాగాలు మరవలేనివన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు, ఎం.బాలయ్య, పైళ్ల యాదిరెడ్డి, బొల్లు యాదగిరి, మద్దెపురం రాజు, పోతరబోయిన సత్యనారాయణ, బత్తిని భిక్షం, ఎండీ ఖలీల్, తూనం సైదులు, ఆకుల ఆంజనేయులు, పి.అంజయ్య, లక్ష్మీనర్సయ్య, వేణు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

తాటి, ఈత వనాలను కాపాడుకోవాలి

చౌటుప్పల్ : తాటి, ఈత వనాలను కాపాడుకోవాలని గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం వీ.రమణ అన్నారు. పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో శుక్రవారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. తాటి, ఈత చెట్లను అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ధ్వంసం చేస్తుండడంతో గీత కార్మికులు ఉపాధి దెబ్బతింటుందన్నారు. సొసైటీలకు ఐదు ఎకరాల భూమిని కేటాయించాలనే జీఓ 560ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. సమావేశంలో నాయకులు వెంకటనర్సయ్య, రాగీరు కిష్టయ్య, కృష్ణస్వామి, అంతటి అశోక్, మారగోని అశోక్, బత్తుల లక్ష్మయ్య, శంకరయ్య, వెంకటేష్, శ్రీనివాస్, వల్లందాసు సతీష్, ఈదయ్య, గీతకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

సంస్థాన్ నారాయణపురం: గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జనగాం గ్రామంలో రూ.6లక్షలతో నిర్మించ తలపెట్టిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులకు ఆయన శంకు స్థాపన చేశారు. కార్యక్రమంలో మంచాల రాజేశ్వరి, దశరథ, గాలయ్య, నర్సింహ, జంగయ్య, యేసు, రవి, కప్పల నర్సింహ, శంకరయ్య పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



భూదాన్‌పోచంపల్లి : సామూహిక వ్రత పూజలు నిర్వహిస్తున్న భక్తులు



భువనగిరి : శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ..

భువనగిరి : పట్టణంలోని శ్రీ పచ్చల కట్టసోమేశ్వరాలయం, రెడ్డివాడలోని శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయాల్లో శుక్రవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలో శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి సహస్ర దీపోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణకర్తలు, మాజీ జెడ్పీటీసీ దంపతులు కోట పుష్పలత మల్లారెడ్డి పాల్గొన్నారు.

గుండాల : కార్తీక మాసం పురస్కరించుకొని మండలంలోని మరిపడిగ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వయంభు లింగేశ్వరుడికి అభిషేకం హోమం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు దుంపల శ్రీనివాస్, లక్ష్మినారాయణ, సోమనారి, రాజు, దుదుక లింగస్వామి, ఎస్ఐ సైదులు, పోలీసులు సైదులు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో శుక్రవారం సామూహిక వ్రతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సహస్ర కార్తీక దీపోత్సవం నిర్వహించి కుంకుమార్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్‌శర్మ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనర్సింహాచార్యులు పాల్గొన్నారు.

రాజాపేట : కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం భక్తి శ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ పూజారి చలివేదుల వెంకట రామకష్ణ శర్మ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. దాత డాక్టర్ వలుగుల శశి కుమార్ స్వాతి దంపతుల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు.



గుండాల : సాయిబాబా ఆలయంలో..



బొమ్మలరామారం : తిరుమలనాథస్వామి ఆలయంలో..

గ్రూప్-4 ఉద్యోగం సాధించిన జైకేసారం యువకుడు



గంజి శ్రీనాథ్

చౌటుప్పల్ రూరల్: మండలంలోని జైకేసారం గ్రామానికి చెందిన గంజి శ్రీనాథ్ గ్రూప్-4 ఉద్యోగం సాధించాడు. భువనగిరి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అకౌంటెంట్‌గా నియామకమయ్యాడు. శ్రీనాథ్‌ను పలువురు గ్రామస్తులు అభినందించారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

రామన్నపేట : మండలంలోని పల్లివాడ, సూరారం, ఎన్నారం, కుంకుడుపాముల, ఇస్కిళ్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ సురేష్ పరిశీలించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, పలువురు సిబ్బంది ఉన్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెంకన్న

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా మండలంలోని పెద్దగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు లచ్చుమల్ల వెంకన్న ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మునుగోడు : ప్రభుత్వ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుందని, అధికారులు కొన్ని నిబంధనలు సడలించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బండా శ్రీశైలం కోరారు. శుక్రవారం మండలంలోని సింగారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మిర్యాల భరత్‌కుమార్ ఉన్నారు.

వైభవంగా కంఠమహేశ్వరుడి కల్యాణ మహోత్సవం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సురమాంబ – కంఠమహేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం వేద పండితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నుంచి స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చి ఎదుర్కోలు నిర్వహించారు. అనంతరం దేవతామూర్తుల కల్యాణమహోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకల్లో మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమణ, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్ సందగళ్ల విజయసతీష్, గౌడ సంఘం నాయకులు బత్తుల లక్ష్మయ్య, చింతకింది అంజయ్య, చెవగోని వెంకటేశం, ఊడుగు శ్రీనివాస్, తొర్పునూరి వెంకటేశం, బత్తుల శ్రీశైలం, ఎంఎస్‌గౌడ్, ఊడుగు మల్లేష్, తొర్పునూరి బాబు, బొంగు రమేష్, తొర్పునూరి మల్లేషం, లింగస్వామి, మహేందర్, రవి, అశోక్, స్వామి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : కల్యాణ వేడుకలో పాల్గొన్న గౌడ కులస్తులు

సంస్థాన్ నారాయణపురంలో..

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని కంఠమహేశ్వర దేవాలయంలో శుక్రవారం కంఠమహేశ్వర–సురమాంబ కల్యాణమహోత్సవాన్ని వైభవంగా నిర్వహించినారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఆన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు రాపర్తి కరుణాకర్, గౌడ సంఘం అధ్యక్షుడు బద్దం యాదయ్య, గీత పనివారుల సంఘం అధ్యక్షుడు నీళ్ల గాలయ్య, మొగుదాల సత్తయ్య, పాలకూర్ల యాదయ్య, సతీష్, మారగోని వెంకటేష్, రాజు, వెంకటేశం, శ్రీశైలం, రఘు, గణేష్, లింగస్వామి, రాజు, నిఖిల్ పాల్గొన్నారు.



సంస్థాన్‌నారాయణపురం: కంఠమహేశ్వరుడి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు



చౌటుప్పల్ : పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

కనులపండువగా చిల్లాపురం జాతర

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని చిల్లాపురం గ్రామంలో సమీపంలోని గుట్టల్లో స్వయంభువుగా వెలసిన రామలింగేశ్వర స్వామిని జాతర ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి నాడు మాత్రమే జరిగే ఈ జాతరకు ఉమ్మడి జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు ఇక్కడకు తరలివస్తారు. శివ నామస్మరణతో ఈ ప్రాంతమంతా మార్మోగింది. కాగా పవన్ శాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి జల, పాలాభిషేకం చేశారు. ఆలయంలో గల పుట్టకు మహిళలు పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ ఎంపీపీ గుత్త ఉమాదేవి, ప్రేంచందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కరెంటోత్ శ్రీనివాస్ మందుగుల బాలకృష్ణ, భిక్షపతి, లింగస్వామి, జక్కలి ఐలయ్య, మాధవరెడ్డి, ముద్దంగుల నర్సింహ, నాతి లక్ష్మణ్, కిషన్ పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

వలిగొండ : చౌటుప్పల్ మండల కేంద్రంలో డిసెంబర్ 15 నుంచి 17 వరకు నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పులిగిళ్లలో నిర్వహించిన ఇంటింటికీ సీపీఎం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయిలో అందజేయాలని.. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. ప్రజా సమస్యల పట్టించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాల్ రాజు, సిర్పంగి స్వామి, కొమ్మిడి లక్ష్మారెడ్డి, వాకిటి వెంకట్ రెడ్డి, బుగ్గ చంద్రమౌళి, దొడ్డి భిక్షపతి, వెంకటయ్య, నర్సింహ, శంకరయ్య, రమేష్, ముత్యాలు, పుల్లారెడ్డి, కృష్ణయ్య, బాబు, శ్రీకాంత్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తుల తయారీపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సంస్థ నిర్వాహకులు

ఆలేరురూరల్ : మండలంలోని శర్బనాపురం గ్రామంలోని పాడి రైతులకు శుక్రవారం పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ , ఆస్ట్రేలియా అల్యూమిని గ్రాండ్ సంస్థ ఆధ్వర్యంలో పాల పదార్థాల తయారీపై అవగాహన కల్పించారు. పాలకోవా, నెయ్యి, పన్నీరు, రసగుల్లా సుగంధ పాలు ఉత్పత్తుల తయారీ విధానంపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, జనరల్ అంద్రూ, కొండల్‌రెడ్డి సాహిత్యరాణి, మాజీ సర్పంచ్ సుదగాని సత్త రాజయ్య, పరుశరాములు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఆగచెరువును నింపాలి

భువనగిరి రూరల్ : మండలంలోని వడపర్తి గ్రామ పరిధిలో గల ఆగచెరువును నింపాలని సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నరసింహ అన్నారు. మండలంలోని వడపర్తి ఆగచెరువుని శుక్రవారం పలువురు రైతులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో పాండాల మైసయ్య, ఎర్రబోయిన రమేష్ యాదవ్, ఏనుగు లింగా రెడ్డి, రంగ కొండలు, ఎర్రబోయిన మల్లయ్య, పన్నాల అంజిరెడ్డి, ఎర్రబోయిన ఐలయ్య, తోటకూరి యాదయ్య, సీత భిక్షపతి, సుదర్శన్, నరసింహ, మల్లేష్ పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో రాణించాలి

మర్రిగూడ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని యువజన నాయకుడు, సామాజిక కార్యకర్తల వల్లంల సంతోష్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో మహిళలు కోలాటం శిక్షణ పొందేందుకుగాను రూ.41వేలు అందించి సన్మానించారు. అనంతరం సంతోష్ యాదవ్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు ఉన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

చౌటుప్పల్ : పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో శుక్రవారం రచయితలు, కళాకారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 15 నుంచి 17 వరకు నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలన్నారు. కళాకారులు ప్రజల్లో చైతన్యం నింపాలన్నారు. ఎర్ర జెండా పోరాటాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి నర్సింహ, కొండమడుగు నర్సింహ, పాష, బూరుగు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, గోవర్ధన్, భాస్కర్, శివ, ముత్యాలు, రమేష్, సత్తన్న, రత్నకుమార్, దుర్గేష్, ఉపేందర్ పాల్గొన్నారు.